



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 3 ఫిబ్రవరి 2026    5 పేజీలు

## పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే
# ఇందూర్‌లో ఘన విజయం ఖాయం..
### - అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది..**

ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే ఇందూర్‌లో ఘన విజయం ఖాయం అని ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ స్పష్టం చేసారు.గత రెండు సంవత్సరాలుగా నేను ఎమ్మెల్యేగా ఇందూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాలంలో, నగర అభివృద్ధి కోసం సుమారు రూ.130 కోట్ల నిధులను తీసుకురావడం జరిగింది. ఇటీవలి కాలంలో TUFIDC ద్వారా ప్రతి డివిజన్‌కు రూ.1 కోటి చొప్పున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. డివిజన్ కి కోటి రూపాయల నిధులతో సమగ్ర అభివృద్ధి పనులు జరగబోతున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక (మిగతా 2లో)






## లంకె బిందెల పేరుతో లక్షల టోఖరా...
# నిందితుడి అరెస్ట్
### - 7లక్షల నగదు, రెండు కార్లు స్వాధీనం....
### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇతర జిల్లాలకు చెందిన ఒక వ్యక్తి మృత్యు భయం చూపి, కృద్ర పూజలు, లంకె బిందెల పేరుతో లక్షల దోపిడీకి పాల్పడిన మాయగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 26న నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం హోన్నాజీపేట గ్రామానికి చెందిన దుమ్మల్ల బీరవ్వ అనే మహిళకు ఓ అపరిచిత వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు వాస్తు, క్షుద్ర పూజలు, అతీంద్రియా శక్తులున్నాయని నమ్మించాడు. ఆమె ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని అవి తీసేయకపోతే మరణం తప్పదని భయపెట్టాడు. ఈ మేరకు పూజల పేరుతో రూ.8.20 లక్షలు తీసుకుని మోసం చేశాడు. కామారెడ్డిలో డబ్బులు చేతులు మారడంతో సదరు బాధితురాలు కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన కడమంచి నర్సింలు అలియాస్ నర్సారెడ్డితో పాటు మరొక ఇద్దరు కలిసి అమాయక ప్రజలను మూఢనమ్మకాల పేరుతో నమ్మించి డబ్బులు తీసుకుంటున్నారని తేలింది. ఈ ముగ్గురు గత అక్టోబర్ నెలలో చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన లాస్య అనే మహిళ కుటుంబంలో ఆరోగ్య (మిగతా 2లో)



## సాధారణ మున్సిపల్ ఎన్నికల
# రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి
### - సాధారణ ఎన్నికల పరిశీలకులు ప్రశాంత్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. సోమవారం రోజున జరిగిన ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్ అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ల పర్యవేక్షణలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధి కారులు పిఓ సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఏపీవో ఇతర పోలింగ్ అధికారులు ( ఓపిఓ)లను ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 4వ తేదీన నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయని, అలాగే పోలింగ్ సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) ప్రక్రియ 10వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి (మిగతా 2లో)

## కామారెడ్డిలో కలకలం..
# సంచిలో మృతదేహం లభ్యం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో సంచిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. సగం మృతదేహాన్ని దుండగులు కట్టి చెత్తకుప్పలో పడేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని సీఎస్ఐ చర్చి సి ఎస్ ఐ చర్చి సమీపంలోని చెత్త కుప్పలో చెత్త కాగితాలు ఏరుకునే వారికి గోనె సంచిలో నుంచి కాళ్లు కనిపించాయి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు కామారెడ్డి పోలీస్ ఘటనా స్థలికి చేరుకుని గోనె సంచిని తెరిచి పరిశీలించగా.. తల నుంచి నడుం భాగం వరకు లేకుండా నడుం నుంచి కాళ్ల వరకు మాత్రమే ఉన్న సగం మృతదేహం లభించింది. మృతదేహంలోని మిగతా భాగం కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ లభించలేదని పోలీసులు తెలిపారు. మృతదేహం సగం మాత్రమే ఉండడంతో మృతుడు ఎవరో గుర్తించడం కష్టంగా మారిందన్నారు. రెండు మూడు రోజుల క్రితమే హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా కోసి గోనె సంచిలో కట్టి ఇక్కడ పడేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.





## అందుబాటులోకి
# మన ఇసుక వాహనం...
### - ఆన్లైన్ బుకింగ్ యాప్‌తో అక్రమ ఇసుక రవాణాకు చెక్...
### - ఒక క్లిక్ తో ఇంటి ముందరికే ఇసుక...

**సూర్య-నవీపేట్**

అక్రమ ఇసుక రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని మండలంలో అందుబాటులోకి తెచ్చామని తాహాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి నూతన విధానం అమలుకు సంబంధించి అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో ఇసుక అవసరం ఉన్నవారు ఆన్లైన్ బుకింగ్ యాప్ ఎస్ఎస్ఎమ్మెమ్మెస్ లేదా మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆధార్, మొబైల్ నెంబర్ ఉపయోగించి ఇసుకను బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఇసుక అనుమతి కోసం మాన్యువల్ పద్ధతులకు స్వస్తి పలకడంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు చేరుతుందని (మిగతా 2లో)

# ఆరంభంలోనే అక్రమాల ఆరోపణలు...

## - వీధి దీపాల కొనుగోళ్లలో బిల్లింగ్ తేడాలు - సుద్దులం తొలి మహిళా సర్పంచ్ పాలనపై ప్రశ్నలు

## - గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో రసభస

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో కొత్తగా ఎన్నికైన తొలి మహిళా సర్పంచ్ పాలన ఆరంభంలోనే వివాదాస్పదంగా మారింది. వీధి దీపాల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత నెల 8వ తేదీన సుద్దులం గ్రామపంచాయతీ తరపున నిజామాబాద్ గీతాభవన్ కాంప్లెక్స్‌లోని ఓం సాయి ఎంటర్‌ప్రైజెస్ అనే షాపులో వీధిదీపాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే ఈ కొనుగోళ్లకు సంబంధించిన బిల్లులో భారీ తేడాలు ఉన్నాయని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు.సాధారణంగా ఒక్క 36 వాట్ల వీధిదీపం ధర రూ.750గా ఉండగా, గ్రామ పంచాయతీ బిల్లులో ఒక్క లైట్‌కు రూ.1200గా చూపించినట్లు సమావేశంలో వెల్లడైంది. ఈ బిల్లును సర్పంచ్, గ్రామ కార్యదర్శి గత నెల 29న జరిగిన సాధారణ సమావేశంలో ప్రవేశ పెట్టగా, వార్డు సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో సమావేశం రసభసగా మారింది. వార్డు సభ్యులు ధరలపై ప్రశ్నించగా, సంబంధిత షాపులో విచారణ చేసుకోవాలని సర్పంచ్ సూచించినట్లు సమాచారం. అనంతరం గ్రామానికి చెందిన వ్యక్తి అదే షాపులో 36 వాట్ల వీధిదీపాన్ని కొనుగోలు చేయగా, రెండు సంవత్సరాల గ్యారంటీతో కేవలం రూ.750కే ఇవ్వడం జరిగిందని వార్డు సభ్యులు తెలిపారు. ఈ అంశాన్ని సమావేశంలో లేవనెత్తగా, సర్పంచ్ సరైన సమాధానం ఇవ్వలేకపోయారని వారు ఆరోపిస్తున్నారు. పాలన ఆరంభంలోనే ఇలాంటి ఆరోపణలు రావడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఇప్పుడే ఇలా ఉంటే, వచ్చే ఐదు సంవత్సరాలు పరిస్థితి ఎలా ఉంటుందో” అంటూ గ్రామంలో చర్చ జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.

# జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయాలి

## - కామారెడ్డిలో గ్రూపు రాజకీయాలకు స్వస్తి, - ‘సమన్వయమే’ విజయ మంత్రం

## - టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ - జిల్లా అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేత

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఏక తాటిపైకి వచ్చి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ లలో క్లీన్ స్విప్ చేయాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు కాంగ్రెస్ అభ్యర్థులకు చెందిన బీఫాములను అందజేశారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవు అన్నారు. అందరం కలిసికట్టుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాం” అని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా అభ్యర్థులకు బీ-ఫామ్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

సమన్వయంతోనే గెలుపు సాధ్యం: పీసీసీ



అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ కేడర్ మధ్య పూర్తి సమన్వయం ఉందని, వర్గ పోరుకు తావులేకుండా అందరూ ఏకతాటిపైకి రావడం శుభపరిణామమని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ‘సమన్వయమే మంత్రం’గా ముందుకు సాగి అన్ని వార్డుల్లో జయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**- ముఖ్య నేతల సమక్షంలో బీ-ఫామ్‌ల పంపిణీ:** మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ అజారుద్దీన్, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల బీ-ఫామ్‌లు అందజేశారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యం గా పనిచేయాలని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా నాయకులకు పిలుపు ఇచ్చారు.కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు. రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మ్యాకల మాధవి.

**సూర్య నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా మండలంలోని చీనూరు గ్రామానికి చెందిన మ్యాకల మాధవిని నియమించి నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు మేకల మాధవి ని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నూతన అధ్యక్షురాలుగా నియమించి, మాధవికి నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మండల మహిళ నూతన అధ్యక్షురాలుగా నియమించినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పుజెప్పిన పదవిని సక్రమంగా నిర్వర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటింటికి వివరిస్తూ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మండలంలోని చీనూర్ గ్రామానికి మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పదవిని ఇచ్చినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య , సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్, చినుర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వెంకయ్య, కాంగ్రెస్ నాయకులు కొండ కృష్ణ , మహేష్ రెడ్డి, రామకృష్ణయ్య, జయరాములు, రాములు , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్జీటీలకు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలి

## - అయ్యాల సంతోష్..

**సూర్య బాన్సువాడరూరల్**



స్థానిక బాన్సువాడ పట్టణం లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమ వారం ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం నాయ కులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారం కోసం ఈ నెల ఫిబ్రవరి 05వ తేదీన ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో “చలో ఢిల్లీ” కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 35 ఉపాధ్యాయ సంఘాలుపాల్గొననున్నాయని చెప్పారు.జిల్లాలోని ఎస్జీటీ ఉపాధ్యాయులు అందరూ తమకు అందు బాటులో ఉన్న ఇతర సంఘాల నాయకులను సంప్రదించి,ఎస్జీటీలకు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పిం చాలనే అంశాన్ని మొదటి డిమాండ్ గా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఎస్జీటీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 25ను తప్పనిసరిగా సవరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అన్ని రకా లుగా ఎస్జీటీ ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమావేశంలో బాన్సు వాడ మండల అధ్యక్షులు పవార్ హీరా లాల్, గౌరవ అధ్యక్షులు బెజగం వెంకటరమణ, ఉపాధ్యక్షులు చింతల విజయ్ కుమార్, అందే పండరి, శ్రీనివాస్ నాయక్, కోశాధికారి నంద్యాల రవి కుమార్, వాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే ఇందూర్‌లో ఘన విజయం ఖాయం..

(మొదటి పేజి తరువాయి)

వసతులు అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించబోతున్నాం. అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.23 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగింది. రానున్న ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఈసారి తప్పకుండా భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేసారు. ఇందూర్ నగరంలో నిర్వహించిన అన్ని సర్వేలు పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇందూర్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే “మన ఇందూర్ మన మేయర్ ” అన్న నినాదం ప్రజల్లో నిజమై నిలుస్తోంది అని తెలిపారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, ఇది ఇందూర్ ప్రజల మనసులోని వాస్తవ స్వరం అని పేర్కొన్నారు. రేపటి నుండి పూర్తిస్థాయిలో అర్బన్ ఎమ్మెల్యే ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

## లంకె బిందెల పేరుతో లక్షల టోఖరా... నిందితుడి అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

సమస్యలు ఉన్నాయని ముందుగా తెలుసుకుని లాస్య సోదరుడు సురేష్?కు కిడ్నీ వ్యాధి, తల్లికి కూడా ఆరోగ్య సమస్యలు ఉన్నట్టు చెప్పడంతో అతన్ని నమ్మారు. తర్వాత వాళ్ళ ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని, వాటితోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తీసేయకపోతే కుటుంబంలో ఎవరో ఒకరు చనిపోతారని భయపెట్టారు. రూ.14 లక్షలు ఖర్చవుతాయని రూ.2.93 లక్షలు తీసుకున్నారు. జనగామ జిల్లాలోనూ కేసులు ఈ ముగ్గురు నిందితులు కలిసి జనగామ జిల్లా కోడకండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు చేసినట్లు విచారణలో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం నర్సింలును అరెస్ట్ చేసి అతని వద్ద రూ.7 లక్షల నగదు, మారుతి స్విఫ్ట్ డిజైర్, హ్యుందాయ్ క్రేటా కార్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలతో అనేక మంది రూ.లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలిసిందని, బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు ఇలాంటి మూఢ నమ్మకాలు నమ్మవద్దని, ఇలాంటి వాటితో భయపెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ నరహరి తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ మున్సిపల్ ఎన్నికల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి.....

(మొదటి పేజి తరువాయి)

ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.శిక్షణ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు బాన్సువాడమున్సిపల్ కార్యాలయం - శిక్షణ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ఎన్ కె డిగ్రీ కళాశాల దేశాయిపేట.,కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల - శిక్షణ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏఎంసి గోడౌన్ (ఎస్పీ కార్యాలయం సమీపంలో)బిచ్కుంద : ప్రభుత్వ డిగ్రీ కళాశాల - శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం -వ్యవసాయ మార్కెట్ యార్డ్ఎల్లారెడ్డి ఎంపిడిఓ కార్యాలయం -శిక్షణడిస్ట్రిబ్యూషన్ కేంద్రం - ప్రభుత్వ డిగ్రీ కళాశాలఈ ఎన్నికల నిర్వహణకు పిఓలు 239 ఏపీవో లు239 ఓపిఓ 645 మొత్తం1195 మంది పోలింగ్ సిబ్బంది, అదనంగా 1398 మంది రిజర్వ్ సిబ్బంది లను నియమించినట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రఘునందన్ సిపిఓ శివకుమార్ ఎస్ఓ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి మన ఇసుక వాహనం...

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. ఆన్లైన్ బుకింగ్ చేసుకుంటే 24 గంటలలో నేరుగా ఇంటికె ఇసుక చేరుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లలో ఇసుక నింపడానికి కేవలం రూ. 612 మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర గృహ నిర్మాణాలు,, ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక రూ.1, 173 చెల్లించాలన్నారు. స్మార్ట్ ఫోన్ లేని వినియోగదారులు పంచాయతీ కార్యదర్శి ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. ఈ చెల్లింపులు ఆన్లైన్ ద్వారా జరపాలని, ఈ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని ఆయన వాటిని పరిశీలించి తాహసిల్దార్ కు ఫార్వర్డ్ చేస్తారని ఇసుక పరిమాణంకు అనుగుణంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తిచేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తామని తెలిపారు.. అవసరమైన ఇసుక తరలింపు కోసం వినియోగదారులే ట్రాక్టర్లు సమకూర్చుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనాథ్, ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణ, నయాబ్ తాహసిల్దార్ రంజిత్ కుమార్, నీటిపారుదల శాఖ ఏఈలు శ్రీధర్, ప్రణయ్ రెడ్డి తోపాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# బాన్సువాడ మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేయాలి

## - జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్స్వాడ మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరాలని నాయకులు కార్యకర్తలు బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు సూచించారు. సోమవారం బాన్సువాడ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థులకు బీ-ఫారాలు పంపిణీ చేశారు.నీలం చిన్నరాజులు, బాన్సువాడ మున్సిపాలిటీ ఇంచార్జ్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మొత్తం 17 మంది అభ్యర్థుల్లో 15 మందికి బీ--ఫారాలు అందజేశారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థులకు మంగళవారం బీ--ఫారాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లా



డుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో చేసిన సేవలను గుర్తించి అభ్యర్థులకు బీ-ఫారాలు అందించామని తెలిపారు.ఎన్నికల ముగింపు వరకు ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 18 గంటలు కష్టపడి పనిచేసి, అత్యధిక కౌన్సి లర్లను గెలిపించి బాన్సువాడ మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షు లు కౌనాల గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిదురు సాయిలు,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, సాయిరెడ్డి, దాకాయ్య, బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికిరణ్, నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



నూతనంగా మంజూరైనటువంటి అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు సర్పంచ్ రెమ్మ భానుచందర్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం మంజూరు చేసినటువంటి అంగన్వాడి భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఎనిమిది లక్షలు, 15 ఫైనాన్స్ నుంచి 2 లక్షలు, డబ్ల్యూడిసిహెచ్ ద్వారా రెండు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. గ్రామంలోని చిన్నారులకు విద్య బోధన చేసేందుకై ప్రభుత్వం అంగన్వాడి భవనాన్ని మంజూరు చేయటం హర్షనీయమని అన్నారు. ఈ భూమి పూజ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు రాజేష్, కవిత, ఇంద్ర, ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు గోపి, అంగన్వాడి కార్యకర్తలు వీణ, రాధిక, గ్రామ పెద్దలు హనుమంతు, నాగరాజు, కార్తీక్, గంగాధర, లింగారం,గంగదాసు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య నవీపేట్**



మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేయనున్నట్లు తాహాసిల్దార్ వెంకటరమణ సోమవారం తెలిపారు. బీసీ 50, ఎస్సీ 19, ఈబీసీ 03, ఎస్టి 13, షాది ముబారక్ 09 మొత్తం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 94 చెక్కులకు సంబంధించిన లబ్ధిదారులు సకాలంలో ఎంపీడీవో కార్యాలయానికి హాజరై చెక్కులను పొందాలని సూచించారు.

## విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామ యువకులు సర్పంచ్ ధర్మతేజకు వినతి పత్రాన్ని అందజేశారు. యువకులు మాట్లాడుతూ మెయిన్ రోడ్డులో విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని త్వరలోనే శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. స్పందించిన సర్పంచ్ గ్రామ పంచాయతీ పాలకవర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శశికాంత్, గాలయ్య, బసవ రాజ్,రాహుల్,నవీన్ తదితరులు ఉన్నారు

## పోషక ఆహార పదార్థాలను అందజేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**





గర్భిణీ ,బాలింతలు మరియు అంగన్వాడి చిన్నారులకు పోషక ఆహార పదార్థాలను అందజేసినట్లు సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు తెలిపారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని ఐదు అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ అందిస్తున్నటువంటి బాల అమృతము మరియు గుడ్లు లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడి చిన్నారులకు పోషక ఆహార పదార్థాలను అందించి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. గర్భిణీ, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను తీసుకొని ఆరోగ్య సంరక్షణను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి కార్యకర్తలు రజిత, సుజాత, పద్మ, రాజ్యలక్ష్మి శ్రీదేవి, ఆశా వర్కర్లు పద్మావతి, చిన్నారుల తల్లులు ఉన్నారు.

## మత్తు పాదార్తల పై అవగాహనా

**సూర్య బాల్కొండ /మెండోరా**




మెండోరా మండలంలోని పోచంపాడు లొ గల తెలంగాణ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో మెండోరా పోలీసుల ఆధ్వర్యం లో గంజాయి, తెల్లకల్లు, సిగిరెట్ మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మెండోరా ఎస్ఐ సుహాసిని పిల్లలతో గంజాయి మత్తుపదార్థాల నిషేధిం చడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమానికి ఆ స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించడం అభినందనీయం

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు క్రీడలలో రాణించడం అభినంద నీయమని, మండలంలోని బస్వాపూర్ గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి చెప్పారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి వాలీబాల్, ఖోఖో పోటీలలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల వారిని సోమవారం సర్పంచ్ అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామా నికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలలో రాణించాలని, క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె చెప్పా రు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌరీ గారి కార్తీక్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజావాణి కి 81 దరఖాస్తులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని 25 వ నెంబర్ లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ సయీద్ అహ్మద్ మస్రూర్, ఏఓ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపా రు.ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ (సి-సెక్షన్), వి. అనిల్, సూపరింటెండెంట్ (ఎఫ్-సెక్షన్)తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ


**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తాలో 4 లక్షల రూపాయలతో వీర శైవ లింగాయత్ ఆరాధ్య దైవమైన మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. మల్లికార్జున శివచార్య స్వామీజీ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించామని లింగాయతులు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా మంగళ హారతులతో బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బసవరాజ్, నాందేవ్, క్యాకప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కర్నె గంగయ్య

**సూర్య,భీమ్‌గల్**




భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కర్నె గంగయ్య బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముత్యాల సునీల్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆయన ముత్యాల సునీల్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే.జే నర్సయ్య,కన్నె సురేందర్,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఏఈ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవా రం గ్రామ సర్పంచ్ జ్యోతి సంతోష్ గౌడ్ హౌసింగ్ ఏఈ లహరిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, నిర్మాణం చేపట్టిన ఇండ్లకు బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక లబ్ధిదారులు ఉన్నారు.

## కెజీబీవీ లో నాన్ టీచింగ్ ఇంటర్వ్యూలు

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**



ముప్కల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు నాన్ టీచింగ్ ఉద్యోగానికి వచ్చిన దరఖాస్తు దారులు ఇంటర్వ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ ముంతాయుద్దీన్, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు గంగారం, సూపెరిండెంట్ దీరజ్ , కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు వినోద తదితరులు పాల్గొని వచ్చిన వారిని ఇంటర్వ్యూ చేయడం జరిగింది. అర్హత కలిగిన వ్యక్తులను ఎంపిక చేసి జిల్లాకు పంపిస్తామని వారు తెలిపారు.

సూర్య www.suryaa.com



# ఉన్నత విద్యా ప్రమాణాలకు ఎన్ ఈ పి–2020 దిక్సూచి

## -ప్రిన్సిపల్ ప్రొ. కె.విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల ఫిబ్రవరి 27, 28 తేదీలలో నిర్వహించనున్న "జాతీయ విద్యా విధానం - 2020 ( ఎన్ ఈ పి-2020)" రెండు రోజుల జాతీయ సదస్సు కరపత్రాలను సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవడానికి ఇటువంటి సదస్సులు ఎంతో అవసరమని ప్రిన్సిపల్ పేర్కొ



న్నారు. ఉన్నత విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాల పెంపునకు నూతన విద్యా విధానం ఒక దిక్సూచిలా పనిచేస్తుందని ఆయన అభివర్ణించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ.. ఈ సదస్సును విజయవ ంతం చేయాలని కోరారు. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన విద్యా మార్పులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, అర్థశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఏ. సుధాకర్, సహాయ ఆచార్యులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, గణిత శాస్త్ర అధ్యాపకులు ఏ.రాజేందర్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు కవిత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండవ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కామారెడ్డి మండలం లింగాయపల్లి లో లయన్స్ క్లబ్ కామారెడ్డి మరియు మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సౌజన్యంతో, గ్రామంలో ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవం తమైనదని ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు సర్పంచ్ రాజయ క్యాంపును ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య మాట్లాడుతూ, పేద ప్రజలు ఇలాంటి అవకాశాలను వాడుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. అలాగే సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ వాలంటీర్లు తమ గ్రామానికి వచ్చి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు , ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ , గ్రామీణ ప్రాంతంలోని పేదలకు వైద్యం అందించడం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు .ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ, బిపి , షుగర్, లాంటి సుమారు ఇరవై రకాల పరీక్షలు చేసి, డాక్టర్ల సూచనల మేరకు మందులు పంపిణీ చేశామన్నారు. సుమారు 200 మంది ఈ శిబిరం ద్వారా ఉచితంగా లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష భూపతి, వార్డ్ మెంబర్లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రదీప్, గంగాధర్, గ్రామస్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు .మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మానందం,తహసీల్దార్ ఆకుల శేఖర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,రెవెన్యూ అధికారులు, సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పాట పరీక్షలో విజేతలు

**సూర్య ఇందూర్**



జిల్లా సాంఘిక శాస్త్ర పోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభాపాట పరీక్షలో జిల్లా స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో కే.నిహారిక, టీజీఎమ్ఎస్ ఆర్మూర్, మొదటి స్థానం జి.సరయు ,టీజీఎమ్ఎస్ ఆర్మూర్ ,రెండవ స్థానం ఎస్. దర్శిని టీజీఎమ్ఎస్, ధర్పల్లి మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు అదేవిధంగా తెలుగు మాధ్యమంలో ఎం. అక్షయ జెడ్పిహెచ్ఎస్ పెంటాకుర్దు మొదటి స్థానం ఎం.సింధు జెడ్పిహెచ్ఎస్ పెంట కలాం రెండవ స్థానం, జి. నరసింహ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. స్టేట్ లెవెల్ వీరు త్వరలో రాష్ట్రస్థాయి ప్రతిభాపాటవ పరీక్ష హైదరాబాదులో జరుగుతున్న దానికి హాజరవుతారు. ప్రతిభాపాటవ పరీక్ష అనంతరం సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇటీవల పదవి ఉన్నతి పొందిన వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీబీ చైర్మన్ సీతయ్య, నిజామాబాద్ సౌత్ ఎంఈఓ సాయి రెడ్డి, సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ,సాంఘిక శాస్త్ర పోరం రాష్ట్ర కార్యదర్శి నారాయణ, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు మురళి, రవి రవీందర్ ,వెంకట్రాంరెడ్డి,గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# సంగీత మృతికి బాధ్యులపై సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరపాలి

**సూర్య బాన్సువాడరూరల్**

గురుకుల విద్యార్థిని సంగీత మృతిపై సిట్టింగ్ జడ్జ్ విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. స్థానిక బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, డీఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీవన్ రాథోడ్ మాట్లాడుతూ, జనవరి 25న బోర్లం గురుకులంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత మృతికి పూర్తి బాధ్యత ప్రిన్సిపాల్



సునీతదేనని ఆరోపించారు. ఈ ఘటనపై సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సునీతపై నామమాత్రపు కేసులు నమోదు చేయడం సరిపోదని, ఆమెపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే సంగీత మృతికి కారణమైన ప్రిన్సిపాల్ సునీత తక్షణమే సంగీత కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సునీత స్పందించి సంగీత కుటుంబాన్ని పరామర్శించాలని, వారి సమక్షంలోనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, సునీత నివాసం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షులు విజయ్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు అశోక్, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్

**సూర్య రెంజల్**

అక్రమ ఇసుక రవాణాలను అరికట్టేందుకై, ప్రభుత్వం ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టడం జరిగిందని తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కమలాకర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శులుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకు, ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ ను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖ అధికారులకు నూతన విధానం అమలు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. మ్యానువల్ విధానాన్ని రద్దు చేస్తూ, ఆన్లైన్ యాప్ నమోదు ప్రక్రియలో ఇసుకను బుక్ చేసుకుని విధంగా చర్యలను చేపట్టాలన్నారు. నమోదు ప్రక్రియను విజయవంతం చేసే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ రఫీ హైమద్,ఎస్ఐ రాజు, హౌసింగ్ ఏఈ సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# 10వ వార్డులో జోరందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో దేవునిపల్లిలోని పదవ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ ఆ వార్డులో ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ మేరకు సోమవారం రోజున వార్డులోని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా వార్డ్ లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వార్డ్ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా తన వంతు సహకారం అందిస్తామన్నారు. చదువుకున్న విద్యావంతురాలు నీలం కళావతి రమేష్ చదువులో ఉన్నత చదువులు చదివి తన సొంత వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి కృషి చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు వార్డు సభ్యులు మహిళా సంఘాల నాయకులు మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య.జీర్కూర్.**



గత మూడు రోజులుగా కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎంఈఓ వెంకన్న, సర్పంచ్ ధర్మతేజ బహుమతులను అందచేశారు. మండల విద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని, ప్రతిభ ఉన్న క్రీడాకారులు రాబోవు రోజులలో గొప్ప అవకాశం గా మలుచుకొని క్రీడలలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఓడిన క్రీడాకారులు నిరాశ చెందకుండా గెలుపుకు అవకాశాలు ఏర్పరచుకొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ భాను ప్రకాష్, మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, ఉప సర్పంచ్ పరమేష్, ఉపాధ్యాయులు శివరాం, కాకయ్య, నాయకులు శశికాంత్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెంజర్ల లో ఎస్ బిఐ నూతన శాఖ ప్రారంభోత్సవం

**సూర్య బాల్కొండ /ముప్కల్**




ముప్కల్ మండలం లోని రెంజర్ల గ్రామం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) నూతన శాఖను సోమవారశీ నాడు విజయవంతంగా ప్రారంభించారు. మేనేజింగ్ డైరెక్టర్ శఅమర రామ్మోహన రావు చీఫ్ జనరల్ మేనేజర్ శఎస్. రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాఖ ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్ బిఐ ప్రాంతీయ కార్య నిర్వహణ అధికారి మహేశ్వర్ కోలేటి జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించి,గ్రామ ప్రజలకు బ్యాంక్ సేవలు మరియు వివిధ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ సీహెచ్.వి. నరసింహారావ్,శాఖ మేనేజర్ ఎన్. శ్రీకాంత్ ,క్యాషియర్ అవినాష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తాళాలు వేసిన ఇళ్లు, షట్టర్లను టార్గెట్ చేస్తూ చోరీ పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 2వ తేదీన అశోక్ నగర్ కాలనీలో జరిగిన చోరీకి సంబంధించి బాధితుడు మాలోత్ బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా (నెల్లూరు జిల్లాలో వేదాయ పాలెంకు చెందిన చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణను పోలీసులు గతనెల 9న అరెస్ట్ చేశారు. ఈ కేసులో తప్పించుకుని తిరుగుతున్న మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మూడవత్ అంజియా, యప్రల్‌కు చెందిన సత్యనారాయణ దొంగసొత్తు కొనుగోలు చేసిన వ్యక్తిలను సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు.తెలంగాణ, ఒడిశా




రాష్ట్రాల్లో. .వీరిద్దరూ కృష్ణారెడ్డి, గొడుగు ప్రభాకర్‌లతో కలిసి తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్నట్టు తేలింది. చోరీల కోసం బైకును చోరీచేసి నంబర్ ప్లేట్ మార్చి వినియోగిస్తున్న విషయంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్లు ఎస్పీ వెల్లడించారు. దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను ముతూట్ ఫైనాన్స్‌లో తనఖా పెట్టారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తులకు సెల్‌ఫోన్లను అమ్మడం, సత్యనారాయణ అనే వ్యక్తి ద్వారా ఇతరులకు అమ్మించి వచ్చిన డబ్బును జల్సాలు, మద్యం, పేకాటకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మొబైల్, ఒక వెండి మొలతాడు, ఒక వెండి ఉంగరం, ఒక వెండి గొలుసు, 89 గ్రాములు గల 9 వెండి ముద్దలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ సీఐ నరహరి పాల్గొన్నారు.

**- లిఫ్ట్ ఇచ్చి బంగారం చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్**

కామారెడ్డి పట్టణంలోని ఓ వృద్ధురాలిని లిఫ్ట్ ఇచ్చి బంగారం చోరీ చేసిన కేసులో దుండగుడిని అరెస్ట్ చేసినట్టు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. భరత్ రోడ్డులో నివాసం ఉంటున్న బట్టు నర్సవ్వ కూరగాయల వ్యాపారం చేసుకుంటుంది. భుపత్రమ్మ కల్యాణ మండపం వద్ద ఆమెతో మాట కలిపిన గాంధారి మండలం నడిమి తండాకు చెందిన రాత్ల రవి గత నెల 30న ఇంటివద్ద దింపుతానని బైకుపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లాక వృద్ధురాలికి కల్లు తాగించి మత్తులోకి జారుకోగానే మెడలో ఉన్న తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కుని పరారయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో సొత్తును అమ్మడానికి వెళ్లిన రవిని సుభాష్ రోడ్డులో పట్టుకుని అరెస్ట్ చేశారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులను నమ్మి లిఫ్ట్ కోసం వాహనం ఎక్కవద్దని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు.

## గురుకుల కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే చెల్లించాలి

**- రాష్ట్ర అధ్యక్షులు నర్సింగ్ రావు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా నడుస్తున్నటువంటి గురుకుల పాఠశాలల్లో సరుకుల రవాణా వివిధ వర్గాల సప్లయర్ల సంబంధించిన బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ గురుకుల పాఠశాలల కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నడుపుతున్న ఒక వెయ్యి 23 గురుకుల పాఠశాలలకు సంబంధించి పనిచేస్తున్నటువంటి సుమారు 5000 మంది కాంట్రాక్టర్లు సంబంధించిన బిల్లులను గత ఐదు నెలల నుండి చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో బిల్లులు చెల్లిస్తే విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన సరుకుల రవాణాలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు. ప్రభుత్వం చెల్లించని యెడల తీవ్ర నష్టాల్లో సరుకుల రవాణా సరఫరా చేస్తున్నామని మాకు తరితగతిన బిల్లులు చెల్లించిన యెడల విద్యార్థులకు సకాలంలో నాణ్యమైన భోజనమంది ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలో ప్రభుత్వానికి వినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు...... కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కృష్ణారెడ్డి కార్యదర్శిగా నవీన్, ఉపాధ్యక్షులుగా కే హరిప్రసాద్, బాలకిషన్, కోశాధికారిగా కే శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నగేష్, రషీద్, అమీన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం,క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి

**-క్రికెట్ విజేత లింగంపేట్ రాయల్స్ టీమ్**

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన నూతన క్రీడా మైదానాన్ని సోమవారం ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మెన్ రజిత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు.అనంతరం గ్రౌండ్ ప్రారంభోత్సవంలో భాగంగా యువకులకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసి క్రీడాకారులను ఆమె పరిచయం చేసుకున్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో మండల కేంద్రానికి చెందిన 7 టీంలు పాల్గొన్నాయి.క్రికెట్ ఆటలో లింగంపేట్ రాయల్స్ టీమ్ విజేతగా నిలువగా,రన్నర్ గా పవర్ ఇట్టర్స్ నిలిచింది.క్రికెట్ విజేత రాయల్స్ టీమ్ బృందానికి ట్రోపిని క్రికెట్ ఆర్గనైజర్స్ బాషు,అఫ్రోజ్ అశ్వక్,సునీల్ అందజేశారు.క్రికెట్ ఆటలో బెస్ట్ బ్యాట్స్మెన్ గా గులాం,బెస్ట్ బౌలర్ గా రఘునందన్ లు మంచి ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆడడంతో వారిని అభినందిస్తూ వారికి కప్ లను ఆర్గనైజేర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌడ రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్,ఎస్సై దీపక్ కుమార్,ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మాజీ సర్పంచ్ అఫ్రోజ్,కాంగ్రెస్ నాయకులు మోహిద్,అర్షద్, పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,పాల్గొన్నారు

## టీ యాప్ మహిళలకు ఎంతో రక్షణ

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం మహిళల ప్రయాణాలను మరింత సురక్షితం చేయడానికి 2024 మార్చి 12న ట్రావెల్ సేఫ్ అనే అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఒక మహిళ ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఆమె క్షేమంగా గమ్యస్థానానికి చేరుకునే వరకు తోడుగా ఉండటమే ఈ యాప్ ప్రధాన ఉద్దేశం. ప్రయాణానికి ముందు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, మొబైల్ నంబర్ వ్యక్తిగత వివరాలతో లాగిన్ అవ్వాలని ప్రయాణం మొదలుపెట్టే ముందు ఎక్కడికి వెళ్లాలో ఎంచుకుని, ఆటో, బస్సు లేదా కారు వంటి వాహన వివరాలను నమోదు చేయాలి. భద్రత కోసం ఒక 4-డిజిట్ పాస్‌కోడ్ సెట్ చేసుకున్న వెంటనే, ట్రిప్ ప్రారంభమైనట్లు మొబైల్‌కు ఒక ఎస్సెమ్మెస్ అలర్ట్ వస్తుందన్నారు. ప్రయాణం మొదలైనప్పటి నుండి ప్రతి 15 నిమిషాలకు ఒకసారి కంట్రోల్ రూమ్ నుండి వాయిస్ కాల్ వస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తుందని ఆ కాల్‌లో ప్రయాణికురాలు సురక్షితంగా ఉంటే '1' అని, ఏదైనా ప్రమాదం లేదా అసౌకర్యం అనిపిస్తే '2' అని నొక్కాల్సి ఉంటుంది. ఆ తర్వాత భద్రతా నిశ్చయం కోసం ముందుగా సెట్ చేసుకున్న 4-డిజిట్ పాస్‌కోడ్ ఎంటర్ చేయాలన్నారు. ఒకవేళ ప్రతిస్పందన సరిగ్గా



లేకపోయినా లేదా అన్‌సేఫ్ అని బటన్ నొక్కినా వెంటనే కంట్రోల్ రూమ్ అప్రమత్తమై సహాయం అందిస్తుంది. గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత ట్రిప్ పూర్తయిందని మొబైల్‌కు ఎస్సెమ్మెస్ రావడంతో ఆ ప్రయాణం విజయవంతంగా ముగుస్తుంది. ఈ విధంగా టీ సేఫ్ యాప్ మహిళల ప్రతి ప్రయాణాన్ని ఒక అదృశ్య రక్షణ కవచంలా పర్యవేక్షిస్తుంది అని జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర అన్నారు.

## వారసంతలో అన్నదానం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని గోకుల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నూతన సంతాలో సోమవారం కూరగాయలు విక్రయించే వారికి లింగంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్ అన్నం ప్యాకెట్లను అందచేశారు.వారి సేవా గుణానికి గ్రామస్తులు,పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొల్ల కాశీరాం,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

**- వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి రాజశ్రీ**

**సూర్య కమ్మర్ పల్లి**



మండల కేంద్రంలోని చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టరు ఓపి సేవలు ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన,ఆరోగ్య పర్యవేక్షకులు స్వరూప, పద్మ ఎల్ టి పవన్, గీత తదితరులు ఉన్నారు.

## ఇసుక కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**సూర్య బోధన్**



భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక రవాణా అనుమతుల కోసం ఆన్‌లైన్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి 'మన ఇసుక వాహనం' పేరుతో ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్ వినియోగంపై బోధన్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ వీఆరఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వికాస్ మహాతో, తహసిల్దార్ విట్టల్, ఏసీపీ శ్రీనివాస్తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ, అనుమతి ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటంతో పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు ఇసుక అందుబాటు మరింత సులభమవుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ బి - ఫారాలు పంపిణీ

**సూర్య బోధన్**



మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్తులకు బి - ఫారాలను అందజేశారు. బోదన్ మునిసిపాలిటి పరిధిలోని 38 వార్డులకు గాను ఎంపికైన అభ్యర్థులకు బి - ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని అభ్యర్థులకు బి - ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా 35వ వార్డు నుంచి మునిసిపల్ మాజీ ఛైర్మన్ పద్మావతి, 25వ వార్డు నుంచి మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు రుద్ర సత్యనా రాయణ, పౌల్, రామరాజు, మీర్ నజీర్ అలీలు కూడా కాంగ్రెస్ అబ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బి.ఫామ్ అందజేత

**సూర్య,భీమ్‌గల్**




భీమ్‌గల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి చేతుల మీదుగా బీ ఫామ్ లు అందజేశారు. 1వ వార్డు-ఆరేపల్లి శ్రీజ,2వ వార్డు- పర్శ కుశలత,3వ వార్డు- తోట సతీష్ కుమార్, 4వ వార్డు- విజయ కోటగిరీ,5వ వార్డు- గంగమణి కర్నె ,6వార్డు- బోదిరె నాగమణి ,7 వ వార్డు - మహమ్మద్ అంజుం అలీ,8వ వార్డు -మామారి సందీప్ ,9వ వార్డు- మల్లెల రాజశ్రీ ,10 వ వార్డు - సంటి లత,11వ వార్డు- సంగ్య మాలవాత్ ,12 వ వార్డు- సుంకరి సౌమ్య ఇచ్చారు.సర్వే ఆధారంగా బి.ఫామ్ ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులను కోరారు.